నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం
19 సెప్టెంబరు
2024
పేజీలు 8
గుంటూరు పల్నాడు



# ప్రక్షాళన జరగాలి

## నేతల నినాదం - జగన్ సీరియస్..!

### పార్టీ పరిస్థితి దిగజారిపోతోంది
### పలువురు నేతలు పార్టీని వదిలి వెళ్తా మంటున్నారు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గత రెండు రోజులుగా వైసీపీ అధినేత జగన్.. పార్టీ ముఖ్య నాయ తాడేపల్లిని ప్రక్షాళన చేయాలంటూ.. మెజారిటీ నాయకులు పోరుపెడుతున్నారు. తాడేపల్లిలో తిష్టవేసిన కొందరు సలహాదారులు.. గతంలో పార్టీకి పనిచేసి.. తర్వాత.. సలహాదారులగా మారిన వారు.. మరికొందరు ప్రజల్లో ఎలాంటి ప్రభావం చూపించని నాయకులను ప్రక్షాళన చేయాలన్నది నాయకుల డిమాండ్‌గా ఉంది. గత రెండు రోజులుగా వైసీపీ అధినేత జగన్.. పార్టీ ముఖ్య

మిగతా 3లో..

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అంతర్మధనం ప్రారంభమైనట్లు తెలుస్తోంది. తాడేపల్లి ప్యాలెస్ లో గత మూడు రోజుల క్రితం పార్టీ అధినేత వైయస్ జగన్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులతో నిర్వహిస్తున్న సమీక్షలో పలువురు నాయకులు అనేక సమస్యలను ఏ కరువు పెడుతున్నారు. ముందు తాడేపల్లి నుంచి నేతల ప్రక్షాళన జరగాలని కొంతమంది నాయకులు చేసిన సూచనల పట్ల మాజీ సీఎం జగన్ సీరియస్ గా స్పందించినట్లు తెలిసింది. పార్టీ సలహాదారుల్లో ప్రక్షాళన అవసరమని పలు రుసూచించారు. ఉత్తరకోస్తా కు చెందిన నేత చేసిన సూచనలను విన్న జగన్ ముందు మీ కుటుంబ సమస్య రోడ్డున పడకుండా చూసుకోండి.. అంటూ చురకలు వేసినట్టు తెలిసింది. పార్టీ అధినేత ప్రజల వద్దకు వస్తే వాస్తవాలు తెలుస్తాయని కొందరు సూచించారు. మరికొందరు పార్టీ పరిస్థితి ఏమాత్రం బాగోలేదని ప్రక్షాళన జరగాల్సిందేనంటూ సూచించినట్టు తెలుస్తోంది. వీరి అభిప్రాయాలపై జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.....



### 32వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు విజ్ఞప్తులు

... 2లో..



### వరద బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం

... 8లో..

# ఇక చాలు, ఆపండి..

- గ్రామ సచివాలయాలకు ప్రభుత్వ ఆదేశాలు..
- అధికారుల తీరుపై ప్రభుత్వం ఆగ్రహం
- సర్టిఫికెట్లపై ఇంకా జగన్ ఫోటోలు ఎలా వస్తున్నాయి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కావస్తున్నా వార్డు, సచివాలయ నిర్వహణ అధికారుల తీరు మారకపోవడంపై ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. సచివాలయం ద్వారా జారీ చేస్తున్న సర్టిఫికెట్లపై కొన్నిచోట్ల మాజీ సీఎం జగన్ ఫోటో ఇంకా ఎలా వస్తుంది.. అని కూటమి నేతలు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో తీరు మారని అధికారులపై చర్యలు తీసుకోవాలని కొంతమంది కోరుతున్నారు. ప్రభుత్వం జారీ చేస్తున్న ధ్రువీకరణ పత్రాలపై నవరత్నాల లోగో ఎలా వస్తుంది అని ప్రశ్నిస్తున్నారు. వెంటనే ధ్రువీకరణ పత్రాలు, సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లపై వస్తున్న జగన్ ఫోటోను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ సమస్య ఉన్నట్లు అధికార పార్టీ నాయకులు ప్రభుత్వం దృష్టికి తెస్తున్నారు......




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఏపీ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వార్డు, సచివాలయాలకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా.. ప్రభుత్వం నుంచి జారీ అవుతున్న సర్టిఫికెట్ల పైన మాజీ సీఎం జగన్ ఫోటోలు దర్శనమిస్తున్నాయి. ధ్రువీకరణ పత్రాల పైన నవరత్నాల లోగోలు ఉండటం పైన ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. దీంతో, ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు విడుదల చేసింది.

**ప్రభుత్వ తాజా ఆదేశాలు..** ఏపీ ప్రభుత్వం తాజాగా వార్డు, గ్రామ సచివాలయాలకు మార్గదర్శకాలు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటై మూడు నెలలు పూర్తయినా ఇంకా ప్రభుత్వ రికార్డులు, ధ్రువీకరణ పత్రాలు, భూమి డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లపై జగన్ ఫోటోలు కనిపిస్తున్నాయి. వీటిని తొలిగించాలని గతంలోనే ప్రభుత్వం ఆదేశించింది. కానీ, ఇప్పటికీ సచివాయాలు...మీ సేవా కేంద్రాల ద్వారా గత ప్రభుత్వంలో నిర్ణయించిన నమూనాలోనే సర్టిఫికెట్లు జారీ అవుతున్నాయి. సర్టిఫికెట్లు, పట్టాల పైన నాడు జగన్ బొమ్మల అంశం పైన కూటమి నేతలు ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించారు.

**సర్టిఫికెట్ల జారీలో..** తమ ప్రభుత్వం వస్తే పాస్‌పుస్తకాలు, ప్రభుత్వ రికార్డులు, సర్టిఫికెట్లపై ఉన్న జగన్ బొమ్మలు తొలగిస్తామని ప్రతిపక్ష నేత హెూదాలో చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా చంద్రబాబు ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు. రైతులకు ఇచ్చే పాసుపుస్తకాలు, విద్యార్థులకు ఇచ్చే ధ్రువీకరణ పత్రాలపై జగన్ ఫోటోలు తొలగించాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే రైతులకు ఇచ్చి ఉంటే వాటి ని వెనక్కి తీసుకోవాలని, రైతులకు రాజముద్ర ఉన్న పాసుపుస్తకాలే ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారు. ఇది జరిగి మూడు నెలలవుతోంది.

మిగతా 3లో..

# ప్రచార ఆర్భాటం తప్ప ఆచరణలో శూన్యం

- **సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2 వరకు 'స్వచ్ఛతా హీ సేవా' పక్షోత్సవాలను ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయి.**
- **స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల తర్వాత పరిస్థితి ఏమిటి?**
- **పరిసరాల శుభత్ర లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండటం సాధ్యమేనా**
- **నడి రోడ్డుపైనే ఉమ్మేసే జనం తీరు మారేదెప్పుడు**
- **మున్సిపల్ విభాగం చెత్త, దోమలు, నిర్మూలన చర్యలు శూన్యం**
- **మహాత్మా గాంధీ కలలు కన్నా పరిశుభ్ర భారతావనిని మనమే సాధించాలి**







స్వచ్ఛ భారత్ అభియాన్ యొక్క ప్రాముఖ్యత. భారతదేశంలో పారిశుధ్యం, పరిశుభ్రత మరియు పరిశుభ్రత యొక్క పరిస్థితిని పరిగణనలోకి తీసుకుంటే స్వచ్ఛ భారత్ మిషన్ చాలా ముఖ్యమైనది. భారతదేశంలో గత సంవత్సరాల్లో పేలవమైన పారిశుధ్యం మరియు పరిశుభ్రత కారణంగా ఏర్పడే వ్యాధుల కారణంగా మిలియన్ల కొద్దీ మరణాలు నమోదయ్యాయి. ప్రజలందరినీ ఈ కార్యక్రమంలోభాగస్వాములను చేయడంతో ఇది ఒక జాతీయోద్యమంగా మారింది. స్వచ్ఛ భారత్ ఉద్యమం ద్వారా ప్రజల్లో ఒక బాధ్యతాయుత ధోరణిని అలవరచడం జరిగింది. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ చురుకైన భాగస్వాములు కావడంతో, మహాత్మా గాంధీ కలలు గన్న 'పరిశుభ్రమైన భారతదేశం' ఆవిష్కారానికి ఒక రూపం రావడం మొదలయింది.

**చెత్త గురించి కొన్ని విషయాలు...**

భారతదేశంలో వ్యర్థ పదార్థాల నిర్వహణకు సంబంధించిన వాస్తవాలు మరియు వాస్తవాలు ఉన్నాయి

**వేగవంతమైన పట్టణీకరణ:** 377 మిలియన్ల జనాభా ఉన్న పట్టణ ప్రాంతాలు ప్రతి సంవత్సరం 62 మిలియన్ టన్నుల ఘన వ్యర్థాలను ఉత్పత్తి చేస్తున్నాయి. అయినప్పటికీ, కేవలం 43 మిలియన్ టన్నులు మాత్రమే సేకరించబడుతున్నాయి ప్రస్తుత వ్యవస్థ లోపభూయిష్టంగా ఉంది, ఇది సరికాని పారవేయడం, అస్థిరమైన డంపింగ్ మరియు పరిమిత రీసైక్లింగ్‌కు దారి తీస్తుంది. ఈ పరిస్థితి పర్యావరణం మరియు ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తుంది

**దోమల నివారణకు చర్యలు శూన్యం....?** పట్టణంలో దోమలను నివారించడం, మున్సిపాలిటీ విఫలం పారిశుధ్య లోపం మూలంగా ఇటీవల దోమల బెడదతొ ప్రజలు విష జ్వరాల, అంటువ్యాధుల పడ్డారు పరిస్థితి ఇప్పుడిప్పుడే కొంచెం చక్కబడుతుంది

**ఫాగింగ్ లేకపాయే..** దోమలేమో పెరుగుతుండే . ఫాగింగ్ మిషన్ల ద్వారా స్ప్రే చేయాల్సి ఉన్నా ఒక్కరోజు కూడా చేసిన పాపాన పోలేదు గుంటూరు నగరంలో ఏ కాలనీలో అడిగిన దోమల మందు చల్లడం లేదు పాగింగ్ చేయట్లేదు అని చెప్తున్నారు, వాటి వల్లే రోగాలు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కమిషనర్ పులి శ్రీనివాసులు చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నారు

**నడి రోడ్డుపైనే ఉమ్మేసే జనం తీరు మారేదెప్పుడు**

కాలక్షేపం అవ్వకపోతే ఉమ్మి వేస్తాం, అలిసిపోతే ఉమ్మి వేస్తాం, కోపం వస్తే ఉమ్మి వేస్తాం, లేదా కొన్నిసార్లు ఊరికే కూడా ఉమ్మి వేస్తాం. ఎక్కడ పడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడు ఉమ్మి వేస్తాం.

2016లో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి స్వయంగా పార్లమెంటులో "ఇది ఉమ్మి వేసే దేశం" అని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

ఆయన చెప్పింది కూడా నిజమే. భారతదేశంలో రోడ్లపై నడుస్తూ ఉమ్మి వేస్తూ ఉండటం చూస్తూ ఉంటాం. కార్లలో డ్రైవ్ చేస్తూ, బైక్ లు నడుపుతూ, ఆటోలు నడుపుతూ కూడా ఉమ్మి వేస్తూ ఉంటారు.

క్షయ లాంటి రోగాల వ్యాప్తికి ఇప్పటికీ ఈ బహిరంగంగా ఉమ్మి వేయడమే కారణం" అని నిపుణులు చెప్తున్నారు

**ఒక ప్రభుత్వం ఏమి అమలు చేయగలదు?**

పరిశుభ్రత, పరిశుభ్రతపై ఈ ప్రాథమిక విషయాలు సాధారణ జ్ఞానం మరియు పౌర జ్ఞానానికి సంబంధించినవి. ప్రజలైన మనకు ఇంగితజ్ఞానం లేకపోతే, ప్రభుత్వం ఏమి చేస్తుంది? "ఉమ్మివేయడం" మరియు "చెత్త విసిరేయడం" ఇప్పటికైనా మన పద్ధతి మార్చుకొని భావితరానికి బాటలు వేద్దాం..

అలాగే అధికారులు, పారిశుద్ధ కార్మికులు, తీసుకునే జీతానికి న్యాయం చేయాలి అని ప్రజలు కోరుకుంటున్నారు

## వసంతాలు ఊరకనే రావు

పులినెవ్వడు బలిఇవ్వడు
మేకనెవ్వడు బతకనివ్వడు
ఇది ఈ లోకం తీరు.

కన్నీటి కడవలతో కష్టాలు తీరవు
రక్తపు చినుకులు రాలక
రామరాజ్యం రాదు
చుట్టూ ముళ్ళు ఉన్నా విరబూసే
గులాబీ గుండె ధైర్యం నీకు లేదా?

కాలం కౌగిట కష్టాల నడవాలో
ముళ్ళు ఉన్నా,రాళ్లు ఉన్నా
తీసేసుకుంటూ,తోసేసుకుంటూ,
రక్కసి మూకల రావణ రాజ్యంలో
కసిగా, ఎన్ని ఎండాకాలాలు
నడవాలో కదా!!

కష్టాలు ఎదురైనప్పుడల్లా,
సానుకూల పరిష్కారమేనా మార్గం?
ఎన్నెన్నో "" లంకణాల "",, ""
లంఘ ణాలతో "" ప్రతి సమస్యకూ,
"" ప్రతి సమస్య""" ఇవ్వలేమా?

కళ్ళకు గంతలు కట్టుకున్న న్యాయం
నిద్రపోతుంది ఏమో కానీ,
అన్యాయం జరిగినప్పుడు,
ఇంటింటి కష్టాలకు ఈతి బాధలకు
ఎదురు తిరిగే మనసేసరిపోతుంది.

నా ఇంట్లో ఇవాళ వాలుతున్న పొద్దు,
ఎర్రటి సూరీడుని ఎగరవేస్తోంది,
నా ఇంట్లో నలిగిన నిశ్శబ్ద గొంతుక
ఏ పెత్తందారుల, అధికారపు,
సామ్రాజ్య గోడలు కూలుస్తుందో?

గుప్పెడు మనశ్శాంతిని కూడా
అఘోరమైన,
తపస్సుతో సాధించుకోవాల్సినపుడు
నీ మీద నీకుండే నమ్మకమే
శత్రువుని భయపెడుతుంది.

విప్లవించే గుణం నీది
విప్లవించే స్థితి నీది
భయం లేదు భయం లేదు మిత్రమా!
నిప్పుల ఉప్పెనతో నీవు సిద్ధమైతే
అక్షర క్షిపణులతో నీ తోడు
నేనుంటా!!



**- మెట్టు శ్రీనివాసరెడ్డి**
**8096638584**

## తాడేపల్లి నుండే ప్రక్షాళన జరగాలి..!

(మొదటిపేజీ తరువాయి)

నాయకులతో భేటీ అవుతున్నారు. బుధ, గురువారాల్లో జరిగిన పలు చర్చల్లో నాయకులు ముక్తకంఠంతో ప్రక్షాళన పాట పాడినట్టు తెలిసింది.

**"వాళ్లు-వీళ్లు చెప్పడం కాదు..** మీరే క్షేత్రస్థాయికి రండి. అసలు మేం ఎలా ఉన్నామో.. ఏం చేస్తున్నామో చూడండి" అని శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ చెప్పారు. అయితే.. ముందునువ్వు కుటుంబ వ్యవ హారాలు చూసుకో అని జగన్ సలహా ఇచ్చినట్టు తెలిసింది. పార్టీకి ఇబ్బందులు రాకుండా చూడాలని కూడా ఆయన ఆదేశించినట్టు సమాచారం. ఇక, ఇదే విషయంపై కర్నూలు జిల్లాకు చెందిన నాయకులు కూడా చెప్పారు. అయితే.. ఈ విషయంపై జగన్ మౌనంగా ఉన్నట్టు తెలిసింది. ఇదిలావుంటే.. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా కేడర్ పరిస్థితి ఎలా ఉందని జగన్ అడిగితే.. మెజారిటీ నాయకులు.. ఏం బాలేదని.. మరికొందరు మాత్రం.. ఫర్వాలేదని సమాచారం ఇచ్చారు. అయితే.. కేడర్ ఇప్పుడు భయాందోళనలో ఉన్నట్టుగా ఎక్కువ మంది చెప్పడం గమనార్హం. తమపై ఎక్కడ కేసులు పెడతారోనని కేడర్ భయపడుతోందని.. వారికి మనోధైర్యం నింపేలా.. మీరు పర్యటించాలని మరికొందరు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేయాలని ఎక్కవగా సూచనలు వచ్చాయి. ఇదే సమయంలో సూపర్ సిక్స్‌పై ప్రజలు ఏమనుకుంటున్నారన్న చర్చ కూడా తెరమీదికి వచ్చింది. ప్రస్తుతం ప్రజలు వేచి చూస్తున్నారని.. మహిళలకు రూ.1500 ఇస్తామని కూడాఇవ్వడం లేదన్న చర్చ జరుగుతోందని.. కోస్తాకు చెందిన మాజీ మంత్రి ఒకరు చెప్పారు. అయితే.. ఇప్పుడు దానిని తెరమీదికి తీసుకువచ్చినా.. ప్రయోజనం లేదని.. ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఫోకస్ చేస్తే.. మంచిదని సూచించారు. అయితే.. ఏతావాతా ఎలా చూసుకున్నా.. ముందు పార్టీకి ప్రక్షాళన చేయాలన్న డిమాండ్లు అయితే.. జగన్‌ను చుట్టుముట్టాయి

## ఇక చాలు, ఆపండి..

(మొదటిపేజీ తరువాయి)

**వెనక్కు తీసుకోండి..** అయినా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఇచ్చే రెవెన్యూ ధ్రువీకరణ పత్రాలు, సర్టిఫికెట్లపై ఇంకా జగన్ బొమ్మలే కనిపిస్తున్నాయి. దీంతో, ఇప్పుడు ప్రభుత్వం ఈ అంశంలో నిర్ణయం తీసుకుంది. వార్డు, గ్రామ సచివాలయాలతో పాటుగా మీ సేవా కేంద్రాల ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లు.. ఇతర ప్రభుత్వ పత్రాల పైన ఏ రాజకీయ నేత..పథకాల లోగోలు లేకుండా జారీ చేయాలని స్పష్టం చేసింది. ఇప్పటికే జారీ చేసి ఉంటే వాటిని వెనక్కు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఇక నుంచి ఎవరైనా గతంలో లాగానే నేతల ఫొటోలతో సర్టిఫికెట్లు జారీ చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఆ రకమైన పత్రాలను సచివాలయాల నుంచి నిలుపుదల చేయాలని ప్రభుత్వం ఉన్నతాధికారులను ఆదేశించింది.

### ఆంధ్రాలో సినీ పరిశ్రమ అభివృద్ధి పై దృష్టిపెట్టండి: మా 'అధ్యక్షుడు-దిలీప్ రాజా

**తెనాలి రూరల్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం, సినీ పరిశ్రమ పై పూర్తి స్థాయిలో, దృష్టి సారించాలని, దీనిపై బుధవారం జరుగుతున్న రాష్ట్ర మంత్రిమండలి కేబినెట్ సమావేశంలో, ప్రతిపాదిత అంశాల గురించి చర్చలు జరపవలసిందిగా మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ వ్యవస్థాపకులు, సినీ దర్శకుడు దిలీప్ రాజా రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. స్థానిక 'మా బి ఎపి' కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థను సమాచారశాఖలో నుండి విడతీసి పర్యాటక,సాంస్కృతిక శాఖల్లో విలీనం చేస్తే ప్రయోజనాలు అధికంగా ఉంటాయన్నారు.సినిమా షూటింగ్ లోకేషన్ లన్ని టూరిజంశాఖ పరిధిలోనే ఉన్నందువలన అనుమతుల కోసం కాలయాపన జరగదని ఆయన స్పష్టం చేశారు.గతంలో ప్రకటించిన నంది అవార్డులను అందజేస్తూ ప్రస్తుతకాలానికి నంది అవా ర్డులను ప్రకటించాలని ఆయన కోరారు.

## బాలలపై వేధింపులు నివారించి స్వేచ్ఛగా చదువుకోనివ్వాలి



**తాడికొండ, మేజర్ న్యూస్ :** తాడికొండ మండల పరిధిలోని దామరపల్లి గ్రామంలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్- క్రాఫ్ ఆధ్వర్యంలో బాలలపై వేధింపులు నివారించాలి! బాలలను స్వేచ్ఛగా చదువుకోనివ్వాలి అనే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫిరంగిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.పి.జి. ప్రసూన మాట్లాడుతూ బాలలపై జరుగుతున్న శారీరక, మానసిక, లైంగిక హింస వేధింపులు మరియు వివక్ష అరికట్టాలని పిలుపునిచ్చారు. యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ డిస్ట్రిక్ట్ కో - ఆర్డినేటర్ కే. సమీర్ కుమార్ మాట్లాడుతూ వేధింపుల నివారణలో బాలల పాత్ర గురించి వివరించారు. ఈ సమావేశంలో క్రాఫ్ జిల్లా కో- ఆర్డినేటర్ జి. వెంకట్ మాట్లాడుతూ బాలల రక్షణ యంత్రంగాల గురించి, బాలల హెల్ప్ లైన్ నెంబర్స్ 1098, డయల్ 100, 112, అలాగే లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టం - 2012 లో కీలకమైన విషయాలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్.సరస్వతి, స్కూల్ హెచ్ఎం నాగమల్లేశ్వరరావు, పి. ప్రియాంక కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, డ్వాక్రా యానిమేటర్ మరియ రాణి, అంగన్వాడి వర్కర్స్ నాగమల్లేశ్వరి, కౌసల్యా దేవి, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళలు, క్రాఫ్ సిబ్బంది జయరాజు, సౌభాగ్యం మరియు బాల పంచాయతి బాలలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ డిఎస్పీగా రమేష్ బాధ్యతలు



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు సబ్ డివిజన్ ట్రాఫిక్ డిఎస్పీగా రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తెనాలి డిఎస్పీగా పని చేస్తున్న రమేష్ ను ఇటీవల జరిగిన బదిలీల్లో గుంటూరు ట్రాఫిక్ కు నియ మిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నగర పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా డిఎస్పి విలేకరులకు తెలిపారు.

## ఇటు స్వచ్ఛత హి సేవ, అటు దుర్గంధం: ఇదీ తెనాలి మున్సిపాలిటీ తీరు.



**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి మున్సిపాలిటీ తీరు చాలా విచిత్రం గా ఉంది. ఒకవైపు పట్టణం లో, కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం, స్వచ్ఛత హీ సేవ, లో భాగంగా, పట్టణంలో పరిసరాల పరశుభ్రత నినాదం తో,ప్రజలను భాగస్వాములను చేసుకొని, వీధులు శుభ్రపరచుట, మురుగు కాల్వలు బాగుచేయటం, దోమల నిర్మలన లాంటి, కార్యక్రమాలు, నిర్వహిస్తుంటే, మరోపక్క వీధుల్లో దుర్గంధం వెదజల్లుతు, పారిశుధ్య లోపం తాండవిస్తుంది. పట్టణంలోని స్థానిక స్వరాజ్ టాకీస్ పక్క సందులో, మరియు నాజర్ పేట లోని మల్లాది వారి వీధి లో (ఎన్ విఆర్ -ఫంక్షన్ హాల్ పక్క )పారిశుధ్యం విషయంలో నిర్వహణ లోపించిందని స్థానికులు వాపోతున్నారు కలరా, మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాలు విజృంభిస్తున్న సమయంలో తెనాలి పట్టణం మున్సిపల్ కమిషనర్ దుర్గంధంపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయంగా ఉందని పట్టణ ప్రజలు వాపోతున్నారు.సాక్షాత్తు మునిసిపల్ చైర్మన్ వార్డు లో కూడా, అలసత్వం పనికిరాదనీ,అసలు మున్సిపల్ సిబ్బంది ఉన్నారా, నిద్రపోతున్నారో కూడా తెలియడం లేదని స్థానిక ప్రజలు విమర్శలు కురిపిస్తున్నారు.

## ఆర్ వి ఆర్ జె సి అధ్యాపకురాలకు డాక్టరేట్



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న సరయు వున్నం కు అన్నామలై విశ్వవిద్యాలయం, చిదంబరం, తమిళనాడు డాక్టరేట్ ప్రదానం చేసింది. అధ్యాపక వృత్తిలో 20 సంవత్స రాలు అనుభవం గడించిన వున్నం "ఇన్వెస్టిగేషన్స్ ఆన్ ఫొటో వోల్టాయిక్ మెటీరియల్స్ ఫర్ మేగ్జిమమ్ పవర్ ఎన్హేన్స్ మెంట్ ఫ్రం ఫొటో వోల్టాయిక్ అరె అండర్ పార్షియల్ షేడింగ్ సిట్యూయేషన్స్" అనే అంశంపై అన్నామలై విశ్వవిద్యాలయానికి చెందిన డా.ఎమ్ వనితశ్రీ మరియు ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన డా. రామకోటేశ్వరరావు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు పి.హెచ్.డి., పొందారు. కళాశాలలో పి.హెచ్.డి కలిగిన స్టాఫ్ మొత్తము 148 మంది వున్నారని, పరిశోధనలను కళాశాల ప్రోత్సహిస్తుందని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. వున్నం పి.హెచ్.డి.పొందిన సందర్భంగా కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్, అకడమిక్స్ అండ్ ఆర్%డ%డి డా.కొమ్మినేని రవీంద్ర, డైరెక్టర్, ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్.శ్రీనివాసరావు, ఈఈ ఈ విభాగాధిపతి డా.కె.చంద్రశేఖర్, తదితరులు ఆమెను అభినందించారు.

## గ్రామ పంచాయతీలలో "స్వచ్ఛతా హీ సేవ"




**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో బుధవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం రెండవ రోజు రోడ్లను శుభ్రపర చుట, చెత్త కుప్పలు తొలగించుట, నీరు నిల్వ ఉన్నచోట వైద్య సిబ్బందిచే లార్వా అభివృద్ధి చెందకుండా అబ్బేటను పిచికారి చేయించడం జరిగిందని ఈవోపీఆర్డి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని ఇళ్ళ ముందు ఎవరు మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలనే తెలియజేశారు. మురుగునీరు నిల్వ ఉన్నచోట దోమలు వృద్ధి చెంది అనేక రకాల వ్యాధులు వస్తాయని తెలియజేశారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని సూచించారు అనంతరం క్లాప్ మిత్రులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలకోటేశ్వ రావు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో సేవలను సద్విని చేసుకోవాలి : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి



**మాచర్ల, మేజర్ న్యూస్ :** గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవచ్చని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం గుంటూరు జనరల్ హాస్పిటల్ లో నూతనంగా నిర్మించిన క్యాన్సర్ విభాగాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తుందని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన క్యాన్సర్ విభాగంలో అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రజలకు సేవలు అందించను న్నారని ఆయన తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో అందించు సేవలు గురించి వైద్యులు ఎమ్మెల్యేలకు వివరించారు.

## ప్రత్తిపాటి నారాయణమ్మ ఆత్మ శాంతి చేకూరాలని ప్రార్ధనలు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి ప్రత్తిపాటి నారాయణమ్మ ఆత్మ శాంతి చేకూరాలని బుధవారం దైవ జనులు ప్రత్తిపాటి పుల్లారావు నివాసం వద్ద సాయంత్రం ఆరాధన కుడికలకు ప్రార్ధనలు నిర్వహించారు. పాస్టర్ నందమూరి కృష్టాఫర్ మరియు లినియోజకవర్గంలోని పలు చర్చిలకు చెందిన దైవజనులు ఈ శాంతి ప్రార్ధనలలో పాల్గొనడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గం లోని పాస్టర్ల అందరకు ముందుగా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. పాస్టర్లకు మా కుటుంబం పై ఉన్న ప్రేమ విడదీయరానిదన్నారు. మా కుటుంబంలోనూ జీసస్ నమ్ముకున్న వారు ఉన్నారని దైవ కుమారుడు యేసు ప్రభువు అని అన్నారు. జీసస్ మనకోసం భూమి పైకి వచ్చి మన కోసం సిలువ మోసి సిలువ వేయబడ్డాడని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఏసుప్రభు ఉన్నాడు కాబట్టే ప్రపంచమంతటా ఆ ప్రభువు గురించి ఏ మూలన చూసిన ఈ దేశంలో చూసిన ఏ గ్రామంలో చూసిన ఈ వీధిలో చూసిన చర్చిలో కనిపిస్తా ఉంటాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఊరికో కోటేశ్వరరావు ఉంటే ఎంత ఉపకారమో..!

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న చింత క్రింద వెంకట కోటేశ్వరరావు మాష్టారు..





**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని మాదినపాడు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న చింత క్రింద వెంకట కోటేశ్వరరావు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడం జరిగింది. కోటేశ్వరరావు మొదటగా 2008. ఫిబ్రవరి 29న దుగ్గిరాలలో మండలంలోని దుగ్గిరాలలో గల వి.బి.యం పాఠశాలలో ఉపాధ్యాయునిగా విదులలో చేరారు. ఆపై ఉపాధ్యాయ సర్దాబాటులో భాగంగా పెనుములు హైస్కూల్లో సామాన్య శాస్త్రం ఉపాధ్యాయుడుగా ఆయన ప్రస్థానం కొనసాగించారు. అక్కడ ఆర్.రాజేంద్ర ప్రసాద్ మాస్టర్ అడుగుజాడల్లో నడుస్తూ పాఠశాలలో వంద శాతం ఉతీర్ణత సాధించి, ఉత్తమ ఉపాధ్యాయుడుగా పేరు తెచ్చుకున్నారు. ఆ తరువాత జరిగిన ఉపాధ్యాయ బదిలీలో భాగంగా 2009 ఆగస్టు 24 న దాచేపలి మండలలోని కొత్తూరు పాఠశాలకు ఆయన వచ్చారు. కొత్తూరు గ్రామం దాచేపల్లి మడల కేంద్రానికి 14 కీ.మీ దూరం కల్గిన కృష్ణనది తీరాన సుగాలి తండాలో వుంది. మొదట్లో కోటేశ్వరరావు మాష్టారు కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చింది. అయినప్పటికీ మొక్కఓని పట్టుదలతో ఆయన పాఠశాలను తీర్చిదిద్దాలని సంకల్పించుకున్నారు. అనుకున్నదే తడవుగా మొదట గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చలు, సమావేశాలు జరిపి, నేటి సమాజంలో చదువు యొక్క ఆవశ్యకత ను తిలిపి గ్రామంలోని పిల్లలందరిని పాఠశాలలో చేరేలా ప్రయత్నించారు. ఆయన కృషికి గ్రామస్తుల సహకారంతో పాఠశాల రూపురేఖలు మార్చేశాయి. మొదట పాఠశాలలో ఆహ్లాదవాతావరణం నెలకొల్పేందుకు రంగులు, వాల్ పెయింటింగ్, భవన నిర్మాణ, తాత్కాలిక మరమ్మతులు చేయించారు. దీనితో పాటు అక్కడి ప్రజల్లో ఒక్కడిగా వుండాలన్న తలంపుతో సుగాలి బాషను నైర్చుకొన్నారు. తద్వారా అక్కడి ప్రజలకు విద్యావ్యవస్థ పైన, వారి పిల్లల భవిష్యత్తు పై వారిలో నమ్మకం పెంచారు. పిల్లలకు విద్యతో పాటు అట పాటలతో కూడిన గుణత్మక విద్యను బోధిస్తూ, మండలానికి ఆదర్శప్రాయంగా పాఠశాలను తీర్చిదిద్దారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి నీటి సౌకర్యం కోసం, తన సొంత ఖర్చులతో మంచి నీటి బోరు వేయించారు. అలాగే ఆటల్లో పాఠశాల విద్యార్థులు మండల స్థాయి క్రీడాకారులుగా తయారు చేశారు. అంతే కాక కోటేశ్వరరావు మాష్టారు అక్కడ చదువు పూర్తి చేసిన పిల్లలు ఉన్నత విద్యకు దుర ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్లుకు పంపించడం, బాలికలను కేజీబివి పాఠశాలలో చేరిపిచ్చుటం వంటివి కూడా ఆయన తన బాధ్యతగా తీసుకునేవారు. అనంతరం ఉపాధ్యాయుల బదిలీలో భాగంగా 2017 ఆగస్టు 9న దాచేపల్లిలో మాదినపడు పాఠశాలకు కోటేశ్వరరావు మాష్టారు బదిలీ అయ్యారు. ఈ పాఠశాలలో చేరిన్నపటి నుచి పిల్లలతో మమకమైె పిల్లల ఆప్యాయత తో సార్వోతో ముఖబి వృధికీ కృషి చేసి నారు ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు నవోదయ, మోడల్స్కూల్ ప్రవేశ పరీక్షల పై దృష్ఠ పేట్టి మంచి ర్యకులు సాధించేలా కృషి చేశారు. ఏ.పి మోడల్ స్కూల్ లు దాచేపల్లి నందు సుమారుగా 120 విద్యార్థులు ఎంపిక అవడానికి కోటేశ్వరరావు మాస్టారు కారణమని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఈక్రమంలో కోటేశ్వరరావు మాష్టారు ను గ్రామ పెద్దలు పలు మార్లు సన్మానాలు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మోడల్స్కూల్ ప్రవేశలలో మంచి ర్యాంకులు కోటేశ్వరరావు పాఠశాలకు చేయదుతాయి ఉపాధ్యాయులలో కూడా సదాభిప్రాయం ఉంది. ఇక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం ఒక సప్రదాయాన్ని తీసుకోని వచ్చి ప్రతి సంవత్సరం విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించడం కోటేశ్వరరావు మాస్టారు కే సాధ్యం. ప్రవేటు పాఠశాలకు ధి టుగా సక్రాంతి సభరాలు, జాతీయ నాయకులు జన్మదినములు వంటి కార్యక్రమాలు నిర్వహించేవారు. తన సొంత డబ్బులతో పేద విద్యార్థులను చదివించి . రెవిన్యూ , పంచాయితీ సైక్రటరీలు ,సర్వ్ యర్లు , ఎడుకేషన్ అసిస్టెట్లుగా తీర్చి విదిన ఘనత కోటేశ్వరరావుకే దక్కింది. ఉత్తమ విలువలు గల కోటేశ్వరరావు మాస్టారు కు జిల్లా స్థాయి ఉతమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావటంలో అతిశయుక్తిలేదు అని మండల విద్యాశాఖ అధికారులు అభినందనలు తెల్పారు . మండల విద్యాశాఖ అధికారులు ఫీనాకపాణి కోటేశ్వరరావు మాస్టారు నిరూపైద విద్యార్థుల పట్లా ప్రత్యక శ్రద్ధ విద్యాభివృద్ధికి ఖుషి చేస్తారు అని తెలియజేసి, మాస్టారు కు అభినందనలు తెలిపారు . మండలం లోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, పేదలు పిల్లల తల్లి దండ్రులు మాస్టారుకు అభినందనలు తెలిపారు. అలాగే సోమవారం జిల్లా కేంద్రం నరసరావు పేటలో విద్యా శాఖ ఆధ్వర్యంలో బాల దినోత్సవం కార్యక్రమము నిర్వహించి జిల్లా లోని ఉత్తమ ఉపాధ్యాయులను సత్కారించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన చింతక్రింద కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను నరసరావు పేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, అలాగే నరసరావు పేట రాష్ట్ర శాసన సభ్యులు చదలవాడ అరవింద బాబులు దుస్సలువా కప్పి, పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించి మాట్లాడు తూ సమాజంలోని వృత్తులలో గొప్పది ఉపాధ్యాయ వృత్తి అని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్ది అవకాశం ఒక్క ఉపాధ్యాయులకు ఉంటుందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు తీసుకున్న వారి కృషి యనలేనిదని కొనియాడారు.

## క్రీడలు నాయకత్వాన్ని పెంపొందిస్తాయి : తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** క్రీడలు నాయకత్వాన్ని పెంపొందిస్తాయని చిలకలూరిపేట తాసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ అన్నారు. బుధవారం స్వచ్ఛంద సేవా సంస్థ ఏ ఎం జి ఉన్నత పాఠశాలలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సెలక్షన్స్ కోసం అండర్ 17, 14 విభాగాల్లో బాలబాలికలకు జూడో పోటీలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా పోటీలను ప్రారంభించిన తాసిల్దార్ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై చిన్ననాటి నుండే దృష్టి పెట్టాలన్నారు. క్రీడలు శరీర ధారుధ్యాన్ని ,మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని వివరించారు. ఏ ఎం జి డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంతి మహంతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిత్వాన్ని, నైపుణ్యతని పెంపొందించుకోవాలన్నారు . జూడో, మార్షల్ ఆర్ట్స్ లాంటి క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు క్రమశిక్షణ చాలా ముఖ్యమని సూచించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కరీముల్లా మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఉద్యోగాల్లో రెండు శాతం రిజర్వేషన్ గా ఇచ్చేందుకు ప్రభుత్వాలు సిద్ధపడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఈ పోటీల్లో గుంటూరు, పల్నాడు , బాపట్ల జిల్లాలో చెందిన 130 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నూతక్కి రవి, షేకు ఖాసిం బుడే, శివరామకృష్ణ, దుర్గ, పిడి ఇమాన్యుల్ రాజ్, శ్రీనివాసరావు , సాయిరాం, సతీష్, ఎం వి సుబ్బారావు, రాజు తదితరులు పాల్గొన్నారు

## చట్టసభల్లో బీసీలకు 33% రిజర్వేషన్లపై హర్షం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చర్యలు తీసుకుంటుందని, పనిచేసే ప్రభుత్వానికి, మాటల ప్రభుత్వానికి తేడా ఇదేనని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. బీసీల్లోని 139 కులాల వారికి ప్రభుత్వలబ్ది అందేలా 56 బీసీ కార్పొరేషన్లను పునర్ వ్యవస్థీకరించటం బీసీలు ఆర్దికంగా మరింత బలోపేతం అవ్వ డానికి దోహదం చేస్తుందన్నారు. ఈ అన్ని కులాలకు న్యాయం చేయటానికి. చిన్నా పెద్దా అన్ని కులాలకు తగిన నిధులు ఇచ్చి వారిని ఆదుకోవటానికి. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బీసీలకు సమ ప్రాతినిధ్యం కల్పించటానికి కూటమి ప్రభుత్వం సిద్దంగా ఉందని వెల్లడించారు.

# శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధ్వర్యంలో నాగులేరు పై గుంతలు పూడ్చివేత





**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కారంపూడి పట్టణ శివారు లోని శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ సమీపంలోని మంత్రాలమ్మ గుడి వద్ద గల నాగులేరు బ్రిడ్జిపై ఎక్కువగా గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నారు, ఈ విషయాన్ని గమనించిన శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ యాజ మాన్యం నాగులేరు బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలకు గత రెండు రోజులుగా మరమ్మతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహన దారులు తరచూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు తమ దృష్టికి వచ్చిన వెంటనే గండ్లు (గుంతలకు) మరమ్మత్తులు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ యాజ మాన్యం, అడ్వైజర్ వర్క్స్ వి.రాజేంద్రప్రసాద్, మేనేజర్ (ఎ. జి. యం. మరియు హెచ్.ఆర్ ) మురళికృష్ణ.. సెక్యూరిటీ ఆఫీసర్ లింగమూర్తి, సీనియర్ నాయకులు చప్పిడి రాము, చావా వీరాంజనేయులు. మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసినడీఈవో ఎం.వెంకటేశ్వర్లు



**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** జిల్లా విద్యాశాఖాధికారి ఎం వెంకటేశ్వర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగారావుపాలెం నందు బుధవారం జరుగుతున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశములను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాంప్లెక్స్ సమావేశంలో ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లా డు తూ. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు మంచి ఫలితాలు రాబట్టడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అనంతరం పాఠశాల లోని 10వ తరగతిని పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత మధ్యాహ్న భోజనమును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతి ని సమీక్షించారు పాఠశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తం మీద పాఠశాల నిర్వహణ, సమన్వయం,పనితీరు పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.వి.రామిరెడ్డి, ఎ.యస్.ఒ. పద్మారావు, ఉపాధ్యాయులు వి. శ్రీనివాసరావు, ప్రభాకర శర్మ, టి. శైలజ, మేరీశౌరీలు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్ జాన్ సైదులు, గ్రామ పెద్దలు నంబూరు శివరామకృష్ణయ్య, తోకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలకు ఒప్పిచర్ల విద్యార్థిని ఎంపిక



**కారంపూడి, మేజర్ న్యూస్ :** ఉమ్మడి ప్రకాశం జిల్లా పంగులూరులో ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ ఖోఖో బాల, బాలికల రాష్ట్ర జట్ల ఎంపికలు జరిగాయి. ఇందులో భాగంగా ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి చదువుచున్న పాశం. శివమణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్ జూనియర్ ఖో ఖో బాలికల జట్టుకు ఎంపికయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ లలితా తెలిపారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన శివమణి ఈనెల 18 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు కృష్ణా జిల్లా గుడివాడలో శిక్షణ పొంది, అనంతరం సెప్టెంబర్ 28 తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు జార్కండ్ రాష్ట్రం లో జరిగే జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్న రత్తయ్య తెలియజేశారు. జాతీయ స్థాయికి ఎంపికైన శివమణికి బుధవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఉపాధ్యాయులు ఆషా, దుర్గా దేవి, నిర్మల, రమాదేవి, అబ్దుల్ రఫి, అంజిరెడ్డి, హనుమంతురావు, కిరణ్ కుమారి, సౌజన్య, సునీత, బలరాం, సీత మహాలక్ష్మి, సంధ్యా మరియు విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## ఇంజినీరింగ్ విద్యార్థినికి చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ఆర్థిక చేయూత



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** విద్యార్థుల ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదనే లక్ష్యంతో బుధవారం స్థానిక ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట వారి ఆర్థిక సాయంతో పేద విద్యార్థులను ఆదుకుంటుందని క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని చెప్పారు. మాలినేని లక్షయ్య ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ ఇంజనీరింగ్ చదువుతున్న భవ్య అనే విద్యార్థినికి రూ 5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ గోరంట్ల పద్మజా ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. పేదరిక అసమానతలు తొలగిపోవాలన్నా. తలరాతలు మారాలన్నా. పేద వర్గాల్లో నుంచి ప్రతి కుటుంబంలో ఇంజనీర్లు, డాక్టర్లు పుట్టుకురావాలని ఆకాంక్షించారు. గతంలోనూ ఇన్నరవీల్ క్లబ్ తరపున ఎంతోమంది పేద విద్యార్థులకి సహాయం అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దాత గోరంట్ల పద్మజా, సెక్రటరీ నార్నే జయలక్ష్మి మొదలైన వారు పాల్గొన్నారు.

## గర్భిణీలు పోషకాహారాన్ని తీసుకోవాలి



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలో పంచాయతీ స్థాయిలో పోషణ మహా కార్యక్రమంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు, సత్వర నమోదులు స్వేచ్ఛాత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించడమైనది. ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.జయలక్ష్మి గర్భిణీ స్త్రీలు బాలింతలను ఉద్దేశించి 1000 రోజులు సంరక్షణ గురించి మాట్లాడుతూ జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, మహిళా సంరక్షణ కార్యదర్శి పి.వర్ధిని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ టి.భావానీ లత, అంగన్వాడీ కార్యకర్తలు కె.శాంతి, డి.అంజమ్మ, యల్.అన్నపూర్ణ, వి.అనురాధ, యం.వీరమ్మ, డి.వీరకుమారి, టి.సుధారాణి గర్భవతులు, బాలింతలు, పిల్లలు, తల్లులు ఎలిమెంటరీ స్కూలు పిల్లలు హాజరయ్యారు.

## బాలికలు స్వీయ రక్షణ నేర్చుకోవాలి

### ఏసిడిపిఓ సంతోష్ కుమారి




**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఉన్న కిషోరబాలికలకు బాలలహక్కులు గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి ఐసిడిఎస్ అధికారులు వివరించారు బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏసి డిపిఓ సంతోష్ కుమారి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా గురించి, బాల్య వివాహాలు పిఓసిఎస్ఓ కింద స్వయంరక్షణ ఎలాచేసుకోవాలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండా లన్నారు. అత్యాచారాలను ఎలా ఎదుర్కోవాలి, తెలివిగా ఎలా స్వీయరక్షణ చేసుకోవాలో తెలియజెప్పారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలి అనే విషయాలు గురించి తెలిపారు. ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలి, చిరుధాన్యాలు రోజు వారీ ఆహారంలో తీసుకోవాలో తెలిపారు. సూపర్వైజర్ అరుణ, ప్రశాంతి, కోటేశ్వరరావు, మంగమ్మ,హెడ్ కానిస్టేబుల్, ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి మరియు స్కూల్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

## వెదురే జీవనాధారం

### మేదర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవం



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** వెదురుతోనే మా జీవనాధారం సాగుతోందని ఆ సామాజిక వర్గ పల్నాడు జిల్లా అధ్యక్షులు జొరిగే వెంకట శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ప్రపంచ వెదురు దినోత్సవం మేదరి సంఘం వారు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మేదర్లు తయారుచేసిన వస్తువులను ప్రదర్శించారు. ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా అధ్యక్షులు జొరిగే వెంకట శ్రీనివాసరావు, యడ్లపాడు సంఘ నాయకులు కొండా కృష్ణమూర్తి, జిల్లా మహిళసంఘ అధ్యక్షురాలు పిల్లి పద్మావతి,జిల్లా యువజనసంఘ అధ్యక్షులు తుమ్మల వెంకటేష్ బాబు,హాజరయి కేతేశ్వర స్వామి వారి చిత్ర పటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసారు. జిల్లా కమిటీ వారిని పట్టణ మేదరి మేదరి సంఘం వారు సన్మానించడం జరిగింది.అనంతరం జిల్లా కమిటివారు కొత్తగా ఎన్నికైన పట్టణ అధ్యక్షులు తుమ్మల శ్యామ్ కుమార్‌ని సన్మానించడం జరిగింది. పట్టణ సెక్రటరీ జొరిగె సుబ్బారావు, కోశాధికారి చందా శేషగిరి, వైస్ ప్రెసిడెంట్ చందా. చిన్న బాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి, జొరిగే ఆంజనేయులు, పెద్దలు. తుమ్మల ఏడుకొండలు, తుమ్మల నాగప్రసాద్, జొరిగే కోటేశ్వరరావు, తుమ్మల వెంకటేశ్వరరావు, సూదేపల్లి శ్యామ్, జొరిగే ఏడుకొండలు, తుమ్మల శ్రీపతి సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## వసంతాలు ఊరకనే రావు..

పులినెవ్వడు బలిఇవ్వడు
మేకనెవ్వడు బతకనివ్వడు
ఇది ఈ లోకం తీరు.

కన్నీటి కడవలతో కష్టాలు తీరవు
రక్తపు చినుకులు రాలక
రామరాజ్యం రాదు
చుట్టూ ముళ్ళు ఉన్నా విరబూసే
గులాబీ గుండె ధైర్యం నీకు లేదా?

కాలం కౌగిట కష్టాల నడవాలో
ముళ్ళు ఉన్నా,రాళ్లు ఉన్నా
తీసేసుకుంటూ, తోసేసుకుంటూ,
రక్కసి మూకల రావణ రాజ్యంలో
కసిగా, ఎన్ని ఎండాకాలాలు నడవాలో కదా!!

కష్టాలు ఎదురైనప్పుడల్లా,
సానుకూల పరిష్కారమేనా మార్గం?
ఎన్నెన్నో "లంకణాల", "లంఘ ణాలతో"
ప్రతి సమస్యకూ, "ప్రతి సమస్య" ఇవ్వలేమా?
కళ్ళకు గంతలు కట్టుకున్న న్యాయం
నిద్రపోతుంది ఏమో కానీ,
అన్యాయం జరిగినప్పుడు,
ఇంటింటి కష్టాలకు ఈతి బాధలకు
ఎదురు తిరిగే మనసేసరిపోతుంది.

నా ఇంట్లో ఇవాళ వాలుతున్న పొద్దు,
ఎర్రటి సూరీడుని ఎగరవేస్తోంది,
నా ఇంట్లో నలిగిన నిశ్శబ్ద గొంతుక
ఏ పెత్తందారుల, అధికారపు,
సామ్రాజ్య గోడలు కూలుస్తుందో?

గుప్పెడు మనశ్శాంతిని కూడా అఘోరమైన,
తపస్సుతో సాధించుకోవాల్సినపుడు
నీ మీద నీకుండే నమ్మకమే
శత్రువుని భయపెడుతుంది.

విప్లవించే గుణం నీది
విప్లవించే స్థితి నీది
భయం లేదు భయం లేదు మిత్రమా!
నిప్పుల ఉప్పెనతో నీవు సిద్ధమైతే
అక్షర క్షిపణులతో నీ తోడు నేనుంటా!!

– మెట్టు శ్రీనివాసరెడ్డి, 8096638584

--------

### హామీ పత్రం



" వసంతాలు ఊరకనే రావు" అనే నా కవిత నా స్వంత రచన, దీనికి సంబంధించిన పూర్తి బాధ్యతలు నావి.

– మెట్టు శ్రీనివాసరెడ్డి, టీచర్, కొండవీటి కమిటీ హై స్కూల్, కొత్త రెడ్డిపాలెం గ్రామం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 522212, సెల్–8096638584

## ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో ఎం.వెంకటేశ్వర్లు

**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** జిల్లా విద్యాశాఖాధికారి ఎం వెంకటేశ్వర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగారావుపాలెం నందు బుధవారం జరుగుతున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశములను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాంప్లెక్స్ సమావేశంలో ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లా డు తూ. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు మంచి ఫలితాలు రాబట్టడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అనంతరం పాఠశాల లోని 10వ తరగతిని పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత మధ్యాహ్న భోజనమును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతి ని సమీక్షించారు పాఠశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తం మీద పాఠశాల నిర్వహణ, సమన్వయం,పనితీరు పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె వి రామిరెడ్డి, ఎ. యస్. ఒ. పద్మారావు, ఉపాధ్యాయులు వి. శ్రీనివాసరావు.,ప్రభాకర శర్మ, టి. శైలజ, మేరీశౌరీలు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్ జాన్ సైదులు, గ్రామ పెద్దలు నంబూరు శివరామకృష్ణయ్య, తోకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దాతలుమా మా అమ్మను కాపాడండి చిన్నారులు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఉన్న వివిధ సంఘాల రూపాన ఉన్న హెల్పింగ్ ఫౌండేషన్లు స్పందించాలని కోరుకుంటున్నాం. గుడిమెట్ల శిరీష అనే ఈ మహిళా చాలా రోజుల నుండి కిడ్నీ లూ పాడై పోయి చాలా ఇబ్బంది పడుతుంది. తల్లి తండ్రులు ఉన్న డబ్బులు పెట్టి అన్ని హాస్పిటల్ చూపించారు. చివరకు కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్ చేస్తేనే ఈమె బ్రతుకగలదు అని డాక్టర్స్ తేల్చి చెప్పారు. వాళ్ళ నాన్న కిడ్నీ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అయితే హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించుకోవడానికి డబ్బులు లేవు. అందరూ స్పందించి మీ వంతుగా స్పందించాలని కోరుకుంటున్నాం. సహాయం చేయదలచిన వారు 6309019498, 9705897567 ఈ నంబర్లను సంప్రదించగలరు.

## తెలంగాణ మద్యం అమ్మకాలపై ఉక్కు పాదం : ఎస్ఐ సతీష్



**మాచవరం, మేజర్ న్యూస్ :** మండలంలో అక్రమ తెలంగాణ మద్యం, అక్రమ మద్యం అమ్మకాలు జరి పితే ఉక్కు పాదం మోపుతామని మాచవరం ఎస్సై సతీష్ అన్నారు. మండలంలోని శ్రీపురం గ్రామంలో అక్రమంగా తెలంగాణ మద్యాన్ని అమ్మకాలు జరుపుతున్న మేఘా వత్ భాలీ భాయ్ వద్ద నుండి 36 తెలంగాణ మద్యం బాటిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సతీష్ బుధవారం తెలిపారు. మండలంలోని ఏ గ్రామాలో నైనా తెలంగాణ మద్యం అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఆయన అన్నారు. ఇటీవల పోలీసులు మారువేశాలతో తెలంగాణ నుండి వస్తున్న అక్రమ తెలంగాణ మద్యాన్ని బల్లకట్టు ద్వారా వస్తున్న మద్యాన్ని పట్టుకోవడంతో మండలంలోని అక్రమద్యాలు అమ్మకాలు జరిపే వాళ్లకు పోలీసులు అంటే భయం పట్టుకుంది. తెలంగాణ అక్రమ మద్యం అమ్మకాలు జరిగితే ఎవర్నీ ఉపేక్షించేది లేదని ఎస్సై సతీష్ స్పష్టం చేశారు.

## కొప్పకొండలో 'స్వచ్ఛతా హి సేవ'



**వినుకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని కొప్పకొండ తండా, కొప్పకొండ గ్రామపం చాయతీలు ఎందు స్వచ్ఛతాహి సేవ 2024 కార్యక్రమాన్ని జి. బి.శివలక్ష్మణ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ అధ్యక్షు తన సమావేశం జరిగింది సమావేశంలో సర్పంచి భూక్య బికినీ బాయ్ మంత్ర నాయక్ తండా మహిళలు పురుషులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ తండాలోని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ఎటువంటి అంటువ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతపాటించాలని పొడి చెత్త తడి చెత్తలను వేరు చేసి %ఎశ్రీఖజూ% మిత్రులకు ఇవ్వాలని, సైడ్ కాలవల్లో చెత్త నిలువ లేకుండా చూడాలని పరిశుభ్రమైన నీటిని త్రాగాలని తడి పొడి చెత్త నుండి సంపదను తయారు చేయాలని ఎస్ డబ్ల్యూ పిసి చెట్లల్లో వర్మి కంపోస్టు తయారు చేసే విధంగా షెడ్లను నిర్మించాలని, గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, డ్రైనేజ్ తీయించడం విద్యార్థులకు స్వచ్ఛత పరుగు పందాలు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సిహెచ్.గీత, డి ఎ రాంబాబు, వెంకటకృష్ణ,, సుబ్రమణ్యం, అమర లక్ష్మి ఆశ వర్కర్, ఉపసర్పంచి ఎం వాగ్య నాయక్, హనుమాన్ నాయక్, జాడో నాయక్, సాలీ బాబు, పెద్దకోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంగన్‌వాడీ మాసోత్సవాలు





**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జాషువా కళా ప్రాంగణం ఆవరణలో అంగనవాడి మాసోత్సవాలు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ పిఆర్పి మేడం బత్తుల పద్మావతి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమారాణి వినుకొండ ప్రాజెక్ట్ అనురాధ మరియు వినుకొండ మున్సిపల్ కమిషనర్ ఎంపీడీవో పాల్గొని అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టిక ఆహారం స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సభకు వినుకొండ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనురాధ సభ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి బత్తుల పద్మావతి మాట్లాడుతూ ఈ మాసం అంతా మాతా శిశు సంరక్షణ తో పాటు ఆరోగ్యకరమైన దేశ నిర్మాణం దిశగా కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న పోషణ అభయాన్ పోషణ మాసాన్ని నెల రోజుల పాటు ప్రజలకు అవగాహన కల్పించేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ ట్రాకర్ ఆర్గనైజేషన్ లో ప్రతిబిడ్డ యొక్క బరువు ఎత్తు ఆన్లైన్ చేయడం జరిగిందని గర్భిణీలకు బాలింతలకు పోషకాహారం పరమ శ్రేష్టమని అందరూ తగిన అవగాహనతో పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని పౌష్టికాహారం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని రక్తహీనత సమస్యలు తలత్తవని ప్రతి ఏటా సెప్టెంబర్ నెలలో గ్రామ గ్రామాన మరియు వాడవాడలలో ముమ్మరంగా అవగాహన సదస్సులు ర్యాలీలు నిర్వహిస్తున్నామని తద్వారా ప్రజలందరూ పౌష్టికాహారంపై అవగాహన పెంపొందించు కుంటారని చిన్నారులు తిన్న ఆహారము వంటపట్ట డానికి నులు పురుగులు నివారణ మాత్రలు ఆల్బెండజోల్ బిల్లలు వాడాలని పరిసరాలు శు భ్రంగా ఉంచుకోవాలని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే ఆహార పదార్థాలే కాకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకున్నట్లయితే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేశారు. సిడిపిఓ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రాలలో పాఠశాలలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహిస్తున్నారని ఇంకా ఇతర ప్రవేట్ స్కూల్ వాళ్ళందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవడం బయట తిరిగేటప్పుడు బూట్లు చెప్పులు ధరించాలి భోజనం తినే ముందు తిన్న తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం మంచి అలవాట్లని ఆరోగ్య సమస్యలకు దూరం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు పోషక విలువల గల ఆహార పదార్థాలను వంటకాల ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు గొంట్ల వెంకమ్మ, రంగయ్యల జ్ఞాపకార్థం వారి మెమోరియల్ ట్రస్ట్ తరపున స్థానిక ఎన్ఎస్పీ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులందరికి నోట్ పుస్తకాలు మరియు పెన్నులను వారి కుమారుడు జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు జి. కమలారామ్ అంద జేశారు. తల్లిదండ్రులు మనకు ప్రత్యక్ష దైవాలని వారిని స్మరించుకుంటూ గత 18 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం నియోజకవర్గంలోని ఒక్కో పాఠశాలకు ఉచితంగా నోటు పుస్తకాలు పెన్నులు పలకలు తదితర విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలారంతో పాటుగా వారి కుమార్తె శ్రీమతి జ్యోతి, భాగవతుల రవికుమార్, భగవాన్ దాస్ మరియు ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కారంపూడిలో గంజాయి పట్టివేత

### కేజీ 250 గ్రాముల గంజాయిని పట్టుకున్న పోలీసులు

**కారంపూడి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కారంపూడిలో గంజాయిని అమ్ముతున్న కాల్వ మహేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా మాచర్ల కు చెందిన లక్ష్మీ శివ నాగమణి మహిళ వద్ద తను తీసుకొచ్చినట్లుగా తెలపడంతో ఆమెను కూడా పట్టుకున్నట్లు కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ టివి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కారంపూడిలో గంజాయి అధికంగా ఉందని తమ దృష్టికి వచ్చిందని దానిలో భాగంగా తన సిబ్బందితో నిఘా పెట్టడంతో మహేష్ పట్టుబడినట్లు అన్నారు. కారంపూడి లోని మరికొందరిపై కూడా నిఘా ఉన్నట్లు త్వరలోనే వారిని సైతం అదుపులోకి తీసుకొని గంజాయి రహిత కారంపూడిగా తీర్చిదిద్దుతామని సీఐ తెలిపారు. అదుపులోకి తీసుకున్న నిందితులను గురజాల సివిల్ కోర్టులో హాజరు పరచగా సివిల్ జడ్జి కెవివి సత్యనారాయణ నిందితులకు 14 రోజులు రిమాండ్ విధించారు.

## అట్టహాసంగా మిలాదున్ నబీ వేడుకల ర్యాలీ..

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మిలాదున్ నబీ వేడుకల సందర్భంగా పట్టణంలోని ముస్లిం సోదరులు బుధవారం భారీ ర్యాలీ (జల్సా) నిర్వహించారు. జరిగిన ర్యాలీ నాయబ్ బజార్ పెద్ద మసీదు నుండి మల్లమ్మ సెంటర్, గాంధీ చౌక్ సెంటర్, గడియారం స్తంభం సెంటర్, మునిసిపల్ కార్యాలయం మీదుగా పట్టణ ప్రధాన వీధుల మీదుగా వెళ్ళింది. ఈ ర్యాలీ లో ముఫ్తి మహమ్మద్ రైస్, సమైక్య ఆంధ్రప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యస్ కె. జిలాని మాలిక్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నరసరావుపేట నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ సయ్యద్ జిలాని, రాష్ట్ర బులియన్ మర్చంట్ అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు షేక్ మస్తాన్ వలి, జానీ మౌలాలి, పల్నాడు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి షేక్ అద్రుఫ్, ఇమామ్ భాష, నన్నేసా, చాంద్ బాషా, బాజీ, జలీల్, రహమత్ అలీ, సుభాని, భాషా, నూర్ అహ్మద్, కరిముల్లా, అమీర్, గౌస్, అజీమ్, సమీవుల్లా, రబ్బాని, నాగూర్, ఖాన్, ఖాదర్ బాషా, హుస్సేన్, తదితరులతో పాటు నరసరావుపేట నియూజకవర్గంలోని ఆయా మసీదుల పేష్ మామ్‌లు, ముఫ్తిలు, మౌలానాలు, మౌజన్‌లు, ముస్లిం మత పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## జెన్ పాక్ట్ కంపెనీ మెగా జాబ్ మేళా..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** జెన్ పాక్ట్ కంపెనీ మెగా జాబ్ మేళా బుధవారం జరిగింది. ఈ కార్యక్ర మానికి అతిధిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కృష్ణవేణి డిగ్రీ కాలేజిలో ఏర్పాటు చేసిన ఏపి స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా మెగా జాబ్ మేళా శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ జెన్ ప్యాక్ట్ కంపెనీ ద్వారా నిరుద్యోగయువతకు ఉద్యోగావ కాశాలు కల్పించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి మంచి ఉద్దేశంతో కల్పించిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పథక సంచాలకులు బాలు యాజమాన్యం నాయక్, సంజీవరావు, కళాశాల వెంకటేశ్వర్లు, నాసరయ్య, రాఘవులు పాల్గొన్నారు.

## నీట్‌లో ఉచిత సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన నీట్ పరీక్షల్లో 608 మార్కులు సాధించిన హాజీ కరిముల్లా తమ్ముడు కుమారుడు ఇర్ఫాన్ ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు బుధవారం అభినందించారు. గుంటూరు మెడికల్ వైద్య కళాశాల లో ఉచిత సీటు సాధించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇర్ఫాన్‌ను విద్యార్థి తల్లి తండ్రులను, ఉపాధ్యాయులు, తోటి స్నేహితులు అభినందించారు.

## యోగా పోటీలలో ప్రతిభ కనబరిచిన ఏ.ఎం.రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల విద్యార్థులు



**నరసరావుపేట మేజర్ న్యూస్:** స్థానిక పెట్లూరివారి పాలెం నందు గల ఏఎం రెడ్డి స్మారక పార్మసీ కళాశాల విద్యార్థినులు డి.ఉష పల్నాడు జిల్లా యోగాసన అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో రిథమిక యోగాసన విభాగంలో మొదటి బహుమతి, ట్రెడిషనల్ యోగాసన విభాగంలో రెండవ బహుమతి, బి.శ్రీ దీప్తి రితమిక్ విభాగం లో మొదటి బహుమతి తో పాటు ట్రెడిషనల్ ఈవెంట్ లో మూడవ బహుమతి సాధించినట్లు ఏ ఎం రెడ్డి కళాశాలల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. నేటి ఆధునిక యుగంలో శారీరక ఉల్లాసం మరియు మానసిక వికాసం ఎంతో ప్రాముఖ్యమైనవని మానసిక ప్రశాంతత మరియు ఏకాగ్రత పెంపొందించడం కోసం యోగా ఎంతో ఉపయోగపడుతుందని తద్వారా ప్రస్తుత యాంత్రిక జీవన విధానంలో ఆధ్యాత్మికతను జోడిస్తూ మనిషి యొక్క ఆలోచన విధానాన్ని మరియు ఆత్మస్థైర్యాన్ని నింపేటువంటి సాధనంగా యోగ ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా శారీరిక దృఢత్వంతో పాటు మానసిక పరిపుష్టి మరియు మనిషి యొక్క స్థిరత్వం కొరకు యోగాసనాలు ఎంతో ఉపయోగ పడతాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి భార్గవ్ భూషణ్ రావు అన్నారు. అలానే ఏం రెడ్డి ఫార్మసీ కళాశాలలో నిత్యం యోగా పట్ల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ యోగా శిక్షణకు అవసరమైన వసతులు కల్పిస్తూ విద్యార్థుల యొక్క మానసిక చైతన్యం కోసం సరైన ఏర్పాట్లు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ ఎం లక్ష్మీ సురేఖ, విభాగాధిపతులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

## లక్షన్నర పలికిన బడేపురం గణపతి లడ్డు



**తాడికొండ మేజర్ న్యూస్ :** తాడికొండ మండలం బడేపురం గ్రామ యూత్ ఆధ్వర్యంలో 25 వ గణపతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. 11 రోజులు పూజలు అందుకున్న అనంతరం మంగళవారం నిమజ్జనం సందర్భంగా గణపతి లడ్డు వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో బడేపురం గ్రామానికి చెందిన కాళీశెట్టి మహేష్ బాబు 1,50116/బిల కు లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కాళీశెట్టి మహేష్ బాబు మాట్లాడుతూ స్వగ్రామంలో బంధుమిత్రులు కుటుంబ సభ్యుల మధ్య ఈ గణపతి మహోత్సవాలలో స్వామివారి లడ్డును దక్కించుకోవడం చాలా సంతోషదాయకంగా ఉందని అన్నారు. స్వామివారి కృప వలన గత మూడుసార్లు గణపతి లడ్డును వేలంలో దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. దైవారాధన అనేది ప్రతీ ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని, ఒక మంచి ఆరోగ్యకరమైన సమాజ స్థాపనకు ఇదే అతి దగ్గరి ఆధ్యాత్మిక మార్గమని యువతను ఆధ్యాత్మిక ప్రపంచానికి దగ్గర చేయటంలో వినాయక చవితి లాంటి పండుగలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. మానవ శక్తి సామర్థ్యాలకు దైవ బలం తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చు అని కాళీశెట్టి మహేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తాయికాంతి కిరణ్,నీలాద్రి వెంకటేశ్వరరావు, కాళీశెట్టి రాజీవ్, మొగిలి మురళి, మణికంత, కాళీశెట్టి మోహన్ రావు,గద్దె బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..



**గుంటూరు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా యువ మోర్చా గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవ లో భాగంగా యువ మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షులు మైలా హరి కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక మల్లినేని ఇంజినీరింగ్ కళాశాల వద్ద మెగా రక్త దానం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివనారాయణ, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ కృష్ణ విచేశారు. ఈ కార్యక్రమంలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పటిబండ్ల రామకృష్ణ, టాబ్బకో బోర్డు చైర్మన్ యశ్వంత్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేకూరి తిరుపతి రావు , యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ యశ్వంత్, జిల్లా ఉపాధ్యక్షులు, రమిసెట్టి గోపి, నాగ గోపి, మునగాల నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శుల ఈశ్వర్ గౌడ్, రామచారులు రాము, రాజా, కార్యవర్గ సభ్యులు, తిలక్, శ్రీనివాస్, పార్వతి, సాయి, యువమోర్చా నాయకులు, గణేష్, ఆకాష్ , హరి నాయుడు, చంద్ర, ఫణి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యం



**తాడికొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలో కూటమి పాలన 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ప్రజలకు వివరిస్తూ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా 100 రోజుల్లో సీఎం చంద్రబాబు నాయుడు అమరావతి, పోలవరం నిర్మాణం పూర్తి చేయడానికి ప్రణాళికలు వేగవంతం చేశారు. 100 రోజులలో రాష్ట్ర పంచాయితీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీలకు ఆర్థిక సంఘం నిధులు విడుదల చేశారు. 100 రోజులలో అన్న క్యాంటీన్లతో పేదలకు ఆహారం, అర్హులైన వారికి 4000 పెన్షన్, అకాల వరదలతో అతలాకుతలమైన ప్రజలను ఆదుకోవడం వంటి సేవలను సీఎం చంద్రబాబు నాయుడు విజయవంతంగా చేపట్టారు. అలానే రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులను త్వరితగతిన చేయవలసినదిగా ఆదేశించారు. దేశం మొత్తం 2030 నాటికి ప్రధాని గ్రీన్ ఎనర్జీ పెట్టుబడుల లక్ష్యం 30 లక్షల కోట్లయితే అందులో 10 లక్షల కోట్లు ఏపీ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించడం శుభపరిణామం. గత పాలకులు చేసిన విధ్వంసాన్ని రూపుమాపి ఆంధ్రప్రదేశ్ కు మంచి రోజులు వచ్చే విధంగా నిర్ణయాలను తీసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు పోయే విధంగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ బండ్ల కోటేశ్వరరావు ,ధనికుల హరిబాబు ,కొలికిపూడి రమేష్ ,చొప్పర యాకోబు ,షేక్ రఫీ ,కాసింశెట్టి పున్నయ్య, చింతల లంక నాంచారయ్య, కేశం బుజ్జి, పెద్దబ్బాయి ,కందుల రామారావు ,పెద్ది తిరుపతిరావు ,జొన్నలగడ్డ సదా, ధనికుల నాగేశ్వరరావు ,ఎర్ర నరసింహారావు ,పెద్దికోటేశ్వరరావు , ఎంపరాల రమేష్,కంతేటి అంజయ్యతదితరులు పాల్గొన్నారు.

## ఫిరంగిపురంలో స్వచ్ఛతా ర్యాలీ




**ఫిరంగిపురం మేజర్ న్యూస్ :** మరుగుదొడ్డి కట్టుకో బహిరంగ విసర్జన మానుకో టాయిలెట్లు ఆరోగ్యానికి తొలిమెట్టు పారిశుద్ధ్యం సమాజ ప్రగతికి చిహ్నం ఇంట్లో ఉంటే పాయికానా అవసరం లేదు దవాఖాన మహిళలంతా కలుద్దాం మరుగుదొడ్డి నిర్మిద్దాం వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణం ఆరోగ్యానికి సుఖమయ మార్గం మరుగుదొడ్డి లేదా సిగ్గు సిగ్గు సిగ్గు వ్యక్తిగత మరుగుదొడ్డి అభివృద్ధికి ఆనవాలు మరుగుదొడ్డి ఉంటేనే ఇంట వ్యాధులు దరి చేరవు నీ వెంట సెల్ ఫోన్ కి ఏంటి తొందర మరుగుదొడ్డి కట్టుకో ముందర మరుగుదొడ్డి ఉంటే ప్రతి ఇంట వ్యాధులు పడవ మీ వెంట మరుగుదొడ్డి కట్టుకు బతుకుబాట దిద్దుకో బహిరంగ మలవిసర్జన సామాజిక రుగ్మత పై కార్యక్రమాన్ని ఫిరంగిపురం గ్రామపంచాయతీ కార్యదర్శి కొల్లి విష్ణువర్ధన్ మరియు పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఉమ్మడిగా చేశారు ప్రజలంతా తెలుసుకొని మరుగుదొడ్డి కట్టుకోవాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు

## వైకుంఠుని సన్నిధిలో, బయటి వ్యక్తుల హవా



**తెనాలి టౌన్ న్యూస్:** కలియుగ దైవం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం, వైకుంఠపురం నందు, గుడికి ఎటువంటి సంబంధం లేని బయటి వ్యక్తుల హవా కొనసాగుతుంది. గత కొద్ది కాలంగా, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో జరుగుతున్నటువంటి నిర్మాణ పనుల్లో, ఇతర మతస్తులు కూడా. కార్మికులుగా చేరి దేవాలయ పరిసరాలను అపవిత్రం చేస్తున్నారు. సిగరెట్లు తాగటం గుట్కా సేవించడం లాంటి మత్తు పదార్థాలను సేవించి, పనివాళ్ళుగా, కార్మికులుగా, విధులలో కొనసాగు తున్నారు. అంతేకాకుండా దేవాలయంలో చెప్పులు స్టాండ్ కొబ్బరికాయలు అమ్మే దుకాణాలు, కొబ్బరి చిప్పల వేలంపాట దారులు, తదితర పనులను కాంట్రాక్ట్ తీసుకున్నటువంటి కాంట్రాక్టర్లు వారి బదులు వేరే తమ వారితో నిర్వహిస్తున్నారు. ఈ కాంట్రాక్టర్లు పెట్టుకున్న పనివారు,దేవాలయం అంతా తమ అధీనంలో ఉన్నట్లు అంత తామే సర్వాధికారులైనట్లుగా ప్రవర్తిస్తున్నారు. వారి నియంత ధోరణిని పూజారులు కూడా నిలువరించలేకపోతున్నారు. ఈ గుడికి పూర్తిస్థాయి కార్యనిర్వహణాకారి లేకపోవడం వలన, దేవాలయం నిర్లక్ష్యానికి గురవుతుంది. ఈ విషయమై ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కాక భక్తులు, అంతర్మధనం చెందుతున్నారు.

## వరద బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం



**పెదకాకాని మేజర్ న్యూస్:** గతంలో అల్పపీడన ప్రభావంతో అతలా కుతల మైన వరద బాధితులకు పెదకాకాని గ్రామానికి చెందిన ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఆఫీసర్,రోటరీ క్లబ్ సెంటినల్ సభ్యులు, అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గోకనకొండ శరత్ బాబు బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద రూ లక్ష చెప్పును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పిల్లి మాణిక్యారావు, జర్నలిస్ట్ కుమార్ పాల్గొన్నారు.

## అలరించిన భక్తి సంగీత విభావరి



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** దానికి నల్లచెరువు ఆరో లైన్ లో శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలువ పందిరిలో స్వరరాగ సుధ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన భక్తి సంగీత విభావరి ప్రేక్షకులు ఆ కట్టుకుంది. గాయని గాయకులు కేవీ సాయిబాబా శర్మ, కృష్ణకుమారి బృందం తమ గాత్రధారులు పలు భక్తి గీతాలను శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై రామకృష్ణ, తబలాపై షణ్ముఖ శర్మ వాద్య సహకార అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రామరాజు కళాకారులను ఘనంగా సత్కరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ కి నటరాజ్ జ్యుయలర్స్ విరాళం



**తెనాలి మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార సంస్థ అయిన నటరాజ్ జ్యువెలర్స్, యాజమాన్యం దివంగత మాజీ మున్సిపల్ చైర్మన్ కొత్తమాసు తులసీదాసు జ్ఞాపకార్థం, వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, 5 లక్షల రూపాయలు విరాళం అందించారు. మాజీమంత్రి తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్, చేతుల మీదుగా ముఖ్యమంత్రికి ఈ విరాళం అందజేశామని, వరద బాధితుల కష్టాలు వారి బాధలు చూసి చలించిపోయామని,అందుకు తమ వంతుగా ఈ విరాళం అందించడం జరిగిందని,నటరాజ్ జువెలర్స్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## తెనాలి జిల్లా కోర్టు కి ఏపిపి నియామకం :



**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి సబ్ కోర్టులో అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా యున్న కోట రమేష్ బాబు రేపు 11వ జిల్లా అదనపు కోర్టుకి అదనపు పబ్లిక్ ప్రాసిక్ క్యూటర్గా ఐ/సిగా నియమించబడినారు. ఇప్పటివరకు ఏపిపిగా పనిచేసిన, డి.మోహనరెడ్డి రాజీనామా చేయటంతో విజయవాడ లోని డైరక్టర్ ఆఫ్ ప్రాసి క్యూషన్ వారి ఉత్తర్వులమేర తెనాలి లో వీరు 11వ జిల్లా అదనపు కోర్టులో రేపు ఉదయం రమేష్ బాబు ఐ/సి గా బాధ్యతలు చేపట్టను న్నారు, వీరు గతంలో కూడా తెనాలి ఏపిపిగా నిబద్ధతతో పనిచేసియున్నారు.

## స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా సీతారామయ్య



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ డి ఎస్ పి గా సీతారామయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో బాగంగా ఎమ్మిగనూరు నుంచి బదిలీపై గుంటూరు జిల్లాకు నూతన స్పెషల్ బ్రాంచ్ డి ఎస్ పిగా సీతారామయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది నూతన స్పెషల్ బ్రాంచ్ డి ఎస్ పి సీతారామయ్యని మర్యాద పూర్వకంగా కలిసిన అభినందలు తెలిపారు.